
ఆ చిన్న పిల్ల ఏడువు మళ్ళీ వినిపిస్తోంది...
'వ్వా౯.. వ్వా౯... వ్వా౯...' పెద్దగా చాలా పెద్దగా...
బాధగా... ఆవేదనతో...
తల్లి ఆవు కనిపించక లేగదూడ పడే ఆవేదన కంటే తల్లి పాలు లేక ఆకలితో ఆక్రందించే శిశువు చేసే ఆలాపన కంటే కొన్ని కోట్ల రెట్లుగా...
ఏడువు... ఒకటే ఏడువు!
మధ్య మధ్యలో అరుపులు... భయపెడుతూ... బీభత్సం చేస్తూ...
'ఫట్... ఫట్'మని బెల్టు శబ్దాలు...

# మనసు పొరలలో...

పి. వసుంధరా దేవి



నా కడుపు తరుక్కుపోతోంది.
నా గుండె చెరువైపోతోంది.
అప్రయత్నంగా కన్నీరు కళ్లలోంచి ఉబికింది.
'హు!' పెద్దగా నిట్టూర్చాను.
"భగవంతుడా! ఎందుకిలా చేస్తావ్... నుదుటి గీతలు ఎందుకిలా వక్రంగా గీస్తావ్...
పెళ్లయ్యి పదేండ్లు దాటినా నా కింకా పిల్లలు పుట్టలేదు... తల్లినై పిల్లల్ని లాలించుదామనే నా కోరిక తీరలేదు...
పిల్లల కోసం అనుక్షణం పరితపించిపోయే నా కడుపు కోతను నువ్వు అస్సలు అర్థం చేసుకోవు... అందరిలా నా కడుపు పండనివ్వవు.
కానీ పిల్లలంటే ఇష్టంలేని పక్కింటి వాళ్లకు మాత్రం బంగారు బొమ్మలాంటి ఆడపిల్లను ప్రసాదించావు.
ఆ తండ్రి రాక్షసంగా హింస పెడుతుంటే...
ఆ లేత ప్రాణం మీద బెల్టు దెబ్బలు పడుతుంటే...
గొంతులోని నరాలు తెగిపోయేలా, రాతి గుండెలు సైతం బద్దలయ్యేలా ఆ పిల్ల ఏడుస్తుంటే నీకు ఆనందంగా ఉంటుందా...

ఛ!... నీకు చేతులెత్తి రోజూ మొక్కుతున్నందుకు నాకే సిగ్గుగా ఉంది.
నీ హృదయం ఒక పాషాణమని, నువ్వే ఒక బండరాయివని కరడుగట్టిపోయిన నిన్ను కరుణామయుడనే కంటే కిరాతకుడనటమే ఉత్తమం... హుఁ!..."
నా మనసు మూగగా ఘోషిస్తోంది.
"ఏమిటి వసూ! అంత పరధ్యానంగా ఉన్నావ్" - ఆయన ప్రశ్నించారు.
"కన్న తండ్రే కసాయివాడిలా కల్లాకపటం తెలియని చిన్న పిల్లని అమానుషంగా హింసించడం నా గుండె భరించలేకున్నది. ఎద రగిలి, ఎలుగెత్తి ఆ అరాచకాన్ని ఆపమంటోందండి..." నా ఆవేదనంతా మాటల రూపంలో ఆయన ముందుంచాను.

"పిచ్చిదానా! ఆ తండ్రి తన కూతుర్ని కొట్టుకొంటాడు... కొనుకొంటాడు, అవసరమయితే అమ్ముకుంటాడు. అడగడానికి నువ్వెవరు - నీకు ఆ పిల్ల ఏమవుతుంది...
ఏమీ కాదు కదా - ఏమీ కానిదాని కోసం బాధపడడం పిచ్చితనమవుతుంది. ఊరుకో బాధపడకు" నన్ను ఓదార్చేందుకు ఆయన చాలా కష్టపడుతున్నారు.
ఆయన కళ్లలో కన్నీటి పొర.
కొంతసేపటికి ఆ పిల్ల ఏడుపు ఆగిపోయింది - అరుపులు, కేవలం కేకలు కూడా మాయమయ్యాయి.

అంతా నిశ్శబ్దంగా ఉంది - 'అలా హింసించడం అమానుషం' అని మనసు గావు కేక వేస్తోంది.
వర్షిస్తున్న కళ్లను కొంగుతో తుడుచుకున్నాను. అంతులేని ఆవేదనను మనసులో అదుముకున్నాను.
గడియారం పది గంటలు కొట్టింది - గదిలో లైటు ఆర్పాను.
గది నిండా చిక్కటి చీకటి... నా మనసులో అలుముకున్నట్టు వెచ్చని ఆయన ఒడిలో గువ్వలా ఒదిగిపోయాను - కాసేపు ప్రపంచానికి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తూ...

** ** **

## 'టిప్' చరిత్ర

ప్రాచీనకాలం నుంచి టిప్ ఉన్నట్టు చరిత్ర చెబుతున్నది. శతాబ్దాల క్రితం మహానగరాలలోనే హొటళ్ళు ఉండేవి. పట్టణాల్లో సైతం గానా బజానా కేంద్రాలు నిర్వహించేవారు. అలాగే దాభాలనేవి [హొటళ్ళ రకానికి చెందినవే] కూడా ఉండేవి. వీటిలో పనిచేసేవారు జీతాలు తీసుకున్నా వారు నమ్మకంతో కూడిన చురుకైన [టు ఇన్సూర్ ప్రాంప్ట్‌నెస్] సేవలు అందించేందుకు వినియోగదారులు బిల్లుపై ఎంతో కొంత చిల్లరడబ్బులు ఇచ్చేవారు. ఈ డబ్బులను వారికి నేరుగా కాకుండా నమ్మకంతో కూడిన చురుకైన సేవలకు [టు ఇన్సూర్ ప్రాంప్ట్‌నెస్] అని ఒక చెక్కడబ్బాకు లేబుల్ అంటించి ఉండేది. దాంట్లోవేసి వెళ్ళేవారు. సేవకులు వాటిని సమంగా పంచుకొనేవారు. ఈ 'టు ఇన్సూర్ ప్రాంప్ట్‌నెస్'లోని పొడి అక్షరాలు టి.ఐ.పి.నే కలిపి 'టిప్' అని చెబుతూ దాన్ని వాడుకలోకి తెచ్చారు.

-శివలీల

"నమస్తే ఆంటీ!" ముద్దు ముద్దు మాటలు ముచ్చటగా వినిపించాయి. గుమ్మం దగ్గర నవ్వుతూ సునీత కనిపించింది - సునీత పక్కింటి వాళ్ల అమ్మాయి
తెల్లగా ముద్దుగా బొద్దుగా బుట్ట బొమ్మలా ఉంది... నాలుగేళ్లు పసిడి మొగ్గ గులాబీ రంగు గౌను ఆ పాప ఒంటి మీద ఇంకా అందంగా ఉంది. చక్రాల్లాంటి కళ్లు... పాలుగారే పసిడి బుగ్గలు...

ఆ మొహంలో చిక్కని చక్కని అమాయకత్వం.
ఓహ్!... దేవుడు పిల్లల్ని ఇంత చక్కగా ఎలా తీర్చిదిద్దుతాడో - నిజంగా వీళ్లను కన్న తల్లిదండ్రులు ఎంతటి అదృష్టవంతులో! నా గుండె గదిలో ఆ పాప ఏడ్పులు ప్రతిధ్వనించాయి... మనసు ఒక్కసారిగా వికలమైపోయింది.

భగవంతుడా! ఎందుకిలా చేస్తావ్ మళ్లీ అనుకున్నాను. చలనం లేని బొమ్మలా కుర్చీలో అలాగే కూర్చుండిపోయాను.
చల్లని స్పర్శ...

ఒక చల్లని పవనంలా... ఒక మహనీయుని ఓదార్పులా చల్లగా చాలా చల్లగా...
ఉలిక్కిపడ్డాను... తన చిట్టి చేతులతో నా చేతుల్ని పట్టుకొంది సునీత.

..."ఆంటీ! ఒంట్లో బాగోలేదా" నా కళ్ళల్లోకి చూస్తూ అడిగింది.
"పాపా! ఒంట్లో బాగానే ఉందమ్మా... మనసులోనే ఏదో బాధ" నా మాటలు అర్థం కానట్టు అమాయకంగా చూసింది. నా కళ్లల్లోంచి జారుతున్న కన్నీళ్లను తన చిట్టి చేతులతో తుడిచింది. నాలో ఏదో అలజడి... ఒక ఉప్పెనలా... ఒక వరద పొంగులా... ఆ పాపను తనివితీరా ముద్దాడి, నా గుండెలకు హత్తుకున్నాను.
పాప కూడా నా చెక్కిలిపై ఒక ముద్దు ఇచ్చింది.
భగవంతుడా... ఈ బంధం శాశ్వతం చెయ్యవా? - ఒక పిచ్చి ప్రశ్న!
...ఒక వెర్రి కోరిక!
"పాపా! రోజూ ఏడుస్తుంటావ్ కదా, నిన్ను ఎవరు కొడతారమ్మా" బుజ్జగింపుగా అడిగాను.
"... ... ... ... ..." నా కళ్లల్లోకి భయంగా చూసింది
"చెప్పవా"
"ఊహూ!" తల అడ్డంగా ఊపింది.
"ఎందుకని"
"భయం!"
"నేనున్నాగా" నా గుండెకు ఇంకా గట్టిగా హత్తుకున్నాను. పాప పెదాలు మెల్లిగా కదిలాయి..." నాన్న!... నాన్న కొడతాడు" ఏడుపు మొహం పెట్టేసింది.

"ఎందుకు కొడతాడు"
"ఏమో!" ఆ పాప మొహం చూస్తే గుండె కరిగిపోతోంది.
"ఏయ్ సునీతా... ఇలా రా" ఒక పిలుపు... క్రూరంగా... కర్కశంగా...
పులి గాండ్రింపు విన్న మేక పిల్లలా ఒణికిపోయింది.
-"అమ్మో! నాన్న.." అంటూ పరుగున వెళ్లిపోయింది.
ఆ పాప వెళ్లిన వైపే చూస్తుండిపోయాను...
ఒక పెన్నిధి కోల్పోయిన అనుభూతి... మనసు మౌనంగా ఉండిపోయింది... కళ్లు మెల్లగా మూతలపడ్డాయి - బాధతో!

** ** **

"రండి... రండి...
నేనే వద్దామనుకొంటున్నా..." గేటు తీసుకుని లోనికి అడుగు పెడుతున్న నన్ను ఆహ్వానించింది పక్కింటి ఆమె.
"నా పేరు వసుంధర" - పరిచయం చేసుకున్నాను.
"నా పేరు ప్రతిమ" - నవ్వింది ఆమె.
"మా పాప సునీత" పరిచయం చేసింది.
"తెలుసు - మా ఇంటికి వచ్చింది రెండుసార్లు" చెప్పాను.

"ఉట్టి అల్లరి పిల్ల" పాపను దగ్గరకు తీసుకుని చెప్పింది.
"మావారు బ్యాంకు మేనేజరు... రఘురామ్..." మా వారి వివరాలు చెప్పాను.
"మా వారు కో-ఆపరేటివ్ బ్యాంకులో క్లర్కు... ప్రకాష్" చెప్పింది తను.

నా కళ్లు గదిని పరికించి... చాలా చక్కగా... అందంగా సర్ది ఉంది... షో కేసులో రకరకాల బొమ్మలు...
"ఇల్లు చాలా చక్కగా సర్దారే" మెచ్చుకోలుగా అన్నాను చిన్నగా నవ్వింది ప్రతిమ... సమాధానంగా.
ప్రతిమ మొహంలోకి పరీక్షగా చూసాను... ఎక్కడో మనసు పొరల అంతరాలలో బాధ గూడుకట్టుకున్నట్టు కనిపిస్తోంది.

ఆ చిరునవ్వు వెనకాల ఏ చేదు నిజమో దాగుందని అనిపిస్తోంది.

గేటు తీసిన చప్పుడు ...

గుబురుగా పెంచిన గడ్డం...

చెదిరిపోయిన తల...

కళ్లు ఎర్రగా చింత నివ్పుల్లా...

వక్కా శాడిస్టులా... ఒక వ్యక్తి లోనికొస్తున్నాడు.

"మా వారు" చెప్పింది ప్రతిమ గుండె గదిలో ఆ పావ ఏడ్పులు ప్రతిధ్వనించాయి. ...ఛ! రాక్షసుడు... మనసులో తిట్టుకున్నాను. మళ్లీ వస్తానంటూ వేగంగా వచ్చేశాను - అక్కడ ఉండబుద్ధి కాక.

గోల!

చిన్న పిల్ల ఏడ్పులు.

శాడిస్టు అరుపులు..

నాకు పిచ్చెక్కుతోంది.

వేగంగా వెళ్లి, రెండు ఇండ్లకు మధ్యనున్న కాంపౌండ్ గోడ మీద తలపెట్టి ప్రక్కింట్లోకి తొంగిచూశాను.

చేతులో బెల్టు.. నల్ల త్రాచులా పొడుగ్గా.

ఆ కళ్లు చింత నిప్పుల్లా ఉన్నాయ్.

ఆ మొహంలో కాల్చుకుతినేలా ఫీలింగ్... పావను బెదిరిస్తూ... 'బెల్టు' గాలిలో ఊపుతున్నాడు... 'ఫట్..ఫట్ మని శబ్దం చేస్తోంది 'బెల్టు' ఒక్కొక్క అడుగు ముందుకువేస్తున్నాడు... వళ్లు కసితో వటవటలాడిస్తున్నాడు ప్రకాష్!

భయం భయంగా...

బిత్తర చూపుల్తుచూస్తూ....

'వూ వూ వూ' ఒ ఏడుస్తోంది సునీత!తలుపు చాటున నిలబడి...

కొంగు నోట్లో కుక్కుకుని...

ఏడుపుని ఆపుకోడానికి తెగ ప్రయత్నిస్తోంది ప్రతిమ!.. వర్షించే మేఘంలా ఆమె కళ్లు కన్నీటిని ధారాలంగా కారుస్తున్నాయి.

నాకు ఏమీ అర్థం కావట్లేదు.

ఏమిటిదంతా...

అతనేమో బెల్టుతో ఆ పావను భయపెడుతున్నాడు. ఆమేమో ఏడుస్తూ ఒక ప్రేక్షకురాలిలా చూస్తోంది..

'హే భగవాన్!

ఏమిటీ నాటకం...

ఎందుకలా ఆ పావను ఏడ్పిస్తావు...

ఛ... నీకస్సలు మనసు లేదు...

ఛ...! బరువెక్కిన గుండెతో ఇంట్లోకి వెళ్లిపోయాను.

* * *

సాయంత్రం ఏడుగంటలయ్యింది...

ప్రతిమ మా ఇంటికి వచ్చింది..

'నమస్తే ఆంటీ'... వలకరించింది సునీత.

మాటలు ప్రారంభమయ్యాయి.

ఈ వేళ ఏం కూర- అన్న దానితో మొదలయ్యి ఎటో వెళ్లిపోయాయి.

నేను మధ్యలో అడ్డుతగులుతూ అడిగాను.

"బంగారంలాంటి పిల్లను ఎందుకలా ఏడ్పిస్తారు... అలా ఏడ్పించడానికి మీకు మనసెలా వచ్చింది..

మీ వారిని మీరు ఆవవచ్చు కదా... ప్రశ్నల వర్షం కురిపించాను.

ఇంతలో కరెంటుపోయింది.

"ఉండండి క్యాండిల్ వెలిగిస్తాను" అంటూ లెచాను.

చీకటి...

కన్నుపొడుచుకున్నా కానరాని చీకటి.

అగ్గిపెట్టె వెతికి వట్టుకున్నాను.

క్యాండిల్ వెలిగించాను..

చీకట్ని చీలుస్తూ క్యాండిల్ వెలుగుతోంది.

ఉన్నట్టుండి గాలి పెద్దగా వీచింది.

ఆ గాలికి క్యాండిల్ రెవరెవలాండింది.

ఆరిపోతుందేమోనని అరచేతులు క్యాండిల్ చుట్టూ, పెట్టానుఉ గాలిని అడ్డుకుంటూ

ప్రతిమ కుర్చీలోంచి లేచింది.

సునీతను గుండెలకు గట్టిగా హత్తుకుని

"వసుంధరగారూ... ఆరిపోతున్న దీపాన్ని వెలిగించటానికి మీరు ప్రయత్నిస్తున్నారు- మా వరిస్థితు కూడా అంతే... మేమూ అదే ప్రయత్నంలో ఉన్నాము" - ఆమె గొంతులో ఏడుపు జీర.. వేగంగా అక్కడి నుండి వెళ్లిపోయింది.

* * *

"వసుంధరగారూ... ఆరిపోతున్న దీపాన్ని వెలిగించడానికి మీరు ప్రయత్నిస్తున్నారు. మా వరిస్థితి కూడా అంతే... మేమూ అదే ప్రయత్నంలో ఉన్నాము" ప్రతిమ మాటలు నా చెవుల్లో గింగురుమంటున్నాయి. ఆ మాటల కర్థం ఏమిటి?

వాటి వెనుక ఏదో పెద్ద విషాదం గూడు కట్టుకుని ఉందని అనిపించింది.

* * *

ప్రక్కింటిముందు రిక్షా ఆగి ఉంది.

చూద్దామని వెళ్లాను.

కన్నీళ్లతో ప్రతిమ!

ఆమె భుజం మీద సునీత.. తోటకూర కాడలా వాడిపోయి "ఎక్కడికి" అడిగాను.

"అరుణ హాస్పిటల్‌కి.. పావకు ఒంట్లో బాగోలేదు" ఏడుపు గొంతుతో చెప్పింది ప్రకాష్ గేటు తాళం వేసి రిక్షా ఎక్కాడు.

రిక్షా ముందుకు కదిలింది.

నా మనసు బాధతో మూల్గింది.

'ప్చ!'... పెద్దగా నిట్టూర్చాను.

* * *

ఒక రోజు గడిచింది.

హాస్పిటల్‌కు వెళ్లిన ప్రతిమ వాళ్లు తిరిగిరాలేదు.

నా మనసు కీడు శంకించింది.

రిక్షాలో 'అరుణ హాస్పిటల్'కు బయలుదేరాను.

రిక్షా ఎంత స్పీడుగా పోతున్నా మెల్లగా పోతున్నట్టే ఉంది. టెన్షన్ భరించడం నా వల్ల కావట్లేదు.

* * *

పావను ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో పెట్టారనితెలిసింది.

వడివడిగా అటువైవు నడిచాను... నా అడుగులు తడబడుతున్నాయి.

అక్కడ.. షోకేసులో బొమ్మలా... అద్దాల గదిలో పావ- మంచం మీద బయట బెంచీ మీద ప్రకాష్, ప్రతిమ...

ప్రకాష్ పిచ్చివాడిలా ఏడుస్తున్నాడు.

ప్రతిమ కళ్లు మేఘాలలా వర్షిస్తున్నాయి. ఆమె శోకదేవతలా ఉంది.

"ప్రతిమా!" పిలిచాను- మెల్లగా నడిచివచ్చింది.

"ఏమిటిదంతా" అడిగాను ఆదుర్దాగా.

"పావకు సరిగ్గా ఊపిరాడడం లేదు.. వరిస్థితి ప్రమాదకరంగా ఉంది"

ఏడుస్తోంది ప్రతిమ.

"ఏమయ్యింది.. పావకున్న జబ్బేంటి.. బంగారంలాంటి పిల్లను ఏడ్పించి ఏడ్పించి- చివరకు శవాన్ని చేయబోతున్నారు. ఛ.. మీరసలు తల్లిదండ్రులేనా?" నా గొంతు ఆవేశంగా వలికింది.

"అంతమాట అనకండి వసుంధరగారూ.. పావ మా ప్రాణం"

"ప్రాణమైతే మరి ఎందుకలా ఏడ్పించేవారు?" కఠినంగా అన్నాను

"ఎందుకంటే... పావకు పుట్టుకతోనే గాలి పీల్చుకునే గొట్టం సన్నగా.. చాలా సనన్నగా ఉంది.. ఐదేండ్ల కంటే ఎక్కువ బ్రతకదన్నారు డాక్టర్లు- ఎక్కువ బ్రతికితే అదృష్టమన్నారు.

పావ ఏడ్చినప్పుడు ఆ గొట్టం కొంచెం విశాలమవుతుందని కూడా చెప్పారు- అందుకే పావను బ్రతికించుకుందామనే తావత్రయంతోనే రోజూ ఏడ్పించే వాళ్లం.

ఇప్పుడు చెప్పండి మేం తల్లిదండ్రులం కామా ప్రతిమ పిచ్చిగా ఏడుస్తోంది.

నా మనసు మొద్దుబారిపోయింది.

"ప్రకాష్‌కి ఒక యాక్సిడెంట్ జరిగి.. ఇక పిల్లలు పుట్టే యోగం కోల్పోయాము. పావ చచ్చిపోతే మా జీవితాల్లో వెలుగు శూన్యం..." ప్రతిమ వలుకులు పిడుగుల్లా అనిపించాయి. ఊపిరందక పావ మృత్యువుతో పోరాడుతోంది.. ఆ లేత గుండెలు ఎగిరెగిరివడుతున్నాయి.

ప్రకాష్ పిచ్చివాడిలా పావనే చూస్తున్నాడు. అతని మొహంలో ఇప్పుడు శాడిస్టు లేడు. ఒక ప్రేమ గల తండ్రి కనిపిస్తున్నాడు. 'హే భగవాన్!... ఇన్నాళ్లూ మనసు పొరల అంతరాల్లో గూడు కట్టుకున్న ఆవేదనను అర్థం చేసుకోకుండా.. ఎన్ని మాటలన్నాను. ఆ అమూల్యమైన ప్రేమను అపార్థం చేసుకున్నాను. ఛ! ప్రకాష్ నా కళ్ల ముందు ఎంతో ఎత్తుకు ఎదిగిపోయాడు- పావ మృత్యువుతో అలా పోరాడుతూనే ఉంది. బాధగా కళ్లు మూసుకున్నాను. ఒక కన్నీటి చుక్క నేలరాలింది మూగగా.

## రాష్ట్రీయ పువ్వు- పక్షి

పువ్వుల కోసం, వక్షుల కోసం అమెరికాలోని అనేక రాష్ట్రాలు ఆ మధ్య పోట్లాడుకున్నాయి. చివరికి వారంతా రాజీవడ్డారు. ఒక్కో రాష్ట్రానికి ఒక పువ్వు, ఒక వక్షి కేటాయించబడింది. 1982 సంవత్సరారంభంలో యునైటెడ్ స్టేట్స్ పోస్టల్ సర్వీసు వారు ఒక్కో రాష్ట్రానికి ఒక పువ్వును, ఒక వక్షిని కేటాయిస్తూ 50 స్టాంపులు విడుదల చేశారు.

ప్రఖ్యాత అమెరికన్ వన్యమృగ చిత్రకారుడైన ఆర్థర్ సింగర్, అతని కొడుకు అలాన్ 50 స్టాంపులను సృష్టించారు. ప్రతి స్టాంపులోనూ ఒక పువ్వు, ఒక వక్షి అందమైన రంగుల్లో మన కన్నులకు విందు చేస్తూ కనిపిస్తాయి. తండ్రి వక్షుల బొమ్మలను గీస్తే, కొడుకు పువ్వులను చిత్రించాడు. అమెరికన్ ప్రభుత్వం ఆ స్టాంపుల ప్రదర్శన నిర్వహించింది.

- రవీంద్ర